క్లుప్తంగా

కొత్త పింఛన్ల పంపిణీ



లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

అల్లవరం: గోడి పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లు ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ శనివారం పంపిణీ చేశారు. గోడిలోని ఆయన నివాసం వద్ద లబ్ధిదారులు సిర్రా విజయలక్ష్మి జంగా వెంకటేశ్వరరావు, బొంతు కాంతమ్మ, అల్లూరి లక్ష్మి కేశనకుర్తి సత్యవతిలకు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దొమ్మేటి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు రేవు శ్రీనివాసరావు, జల్లి ఏడుకొండలు మాకే వెంకటరమణ, కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే పింఛన్లు



విలసవిల్లిలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న సర్పంచ్ ఊర్మిళాదేవి

ఉప్పలగుప్తం: అర్హులందరికీ ఇంటి ముంగిటకే పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అన్నారు. మండలంలోని విలసవిల్లి గ్రామంలో వైఎస్సార్ పింఛన్ కానుక పథకం ద్వారా నూతనంగా మంజూరైన 13 పింఛన్లను సర్పంచ్ ఊర్మిళాదేవి శనివారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, కార్యదర్శి దాసరి కృష్ణాజీ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

తాళ్లరేవు: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పితాని బాలకృష్ణ శనివారం స్థానిక సీహెచ్‌సీలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పి.మల్లవరంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో అత్తిలి బాబూరావు, ముత్యాల జయలక్ష్మి, వీఆర్ఎస్‌బీ ప్రసాద్, విళ్ల వీర, గుడాలి నాని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రత అలవరచుకోవాలి



ఎన్.కొత్తపల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న విద్యాశాఖ సీఎంవో సుబ్రహ్మణ్యం

ఉప్పలగుప్తం: విద్యార్థులు పరిశుభ్రత అలవరచుకోవాలని సీఎంవో బీవీ సుబ్రహ్మణ్యం సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండలంలోని ఎన్.కొత్తపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటానికి చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదే విధంగా పరిశుభ్రతపై తమ తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 సత్తి సత్యకృష్ణ, హెచ్ఎం బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌డీసీ ఫలితాల్లో యానాం అభ్యర్థుల జోరు

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా లోయర్ డివిజన్ క్లర్క్(ఎల్‌డీసీ) పోస్టులకు ఈ నెల 24న నిర్వహించిన రాత పరీక్షల్లో యానాం నియోజకవర్గం నుంచి 20 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎల్‌డీసీ ఫలితాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ శనివారం విడుదల చేసింది. యానాం నుంచి దోనెపూడి మానస రమణి సింధూజ, పి.వెంకటసుధాకర్, దువ్వారపు గణేష్, కనకాల లక్ష్మీనారాయణ, కర్రెడ్ల అరుణాదేవి, పుగాకు సాయిబాబా, పల్లా అమ్మాజీ, కాశీకృష్ణ, కడింశెట్టి సుశాంత రెడ్డి, కూనపురెడ్డి హేమ వెంకటలక్ష్మి తదితరులు ఎంపికయ్యారు. పుదుచ్చేరి వ్యాప్తంగా 164 పోస్టులకు గాను ఒక్క యానాం నుంచే 20 మంది ఎంపిక కావడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ విలేకరులతో పేర్కొన్నారు. తన వ్యక్తిగత ఖర్చుతో ఏర్పాటుచేసిన కోచింగ్‌ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారన్నారు.

ఈ నెల 5న మండల సర్వసభ్య సమావేశం

పి.గన్నవరం: స్థానిక మండల పరిషత్ సమావేశంలో ఈనెల 5న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ ఎం.భారతి తెలిపారు. ఎంపీపీ అంబటి భూలక్ష్మి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



ఉప్పలగుప్తంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు సంపదరావు తదితరులు



ముమ్మిడివరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు



పాతయింజరంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పేదల గుండె చప్పుడు రాజన్న

- మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ
- మహానేతకు ఘనంగా నివాళులు



వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించిన మల్లాడి కృష్ణారావు తదితరులు



తాళ్లరేవు చెరువుగట్టు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అమలాపురం టౌన్: మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండె చప్పుడని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధలు అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక హైస్కూలు, గడియారం స్తంభం సెంటర్లలో శనివారం ఉదయం జరిగన వర్ధంతి కార్యక్రమాలకు మంత్రి విశ్వరూప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత హైస్కూలు సెంటరులోని డాక్టర్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజల వాస్తవ అవసరాలకు అనుగుణంగా సంక్షేమాన్ని అందించి అసలైన సారథిగా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రజారంజక పాలన, సంక్షేమ ఫలాల గురించి వివరించారు. గడియారం స్తంభం సెంటరులో పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్ర మణి, వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామగోపాల్, అమలాపురం ఏఎంసీ చైర్‌పర్సన్ దంగేటి డోలామణి, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సంసాని చంద్రశేఖర్, సెంట్రల్ డెల్టా బోర్డు చైర్మన్ కుడుపూడి బాబు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అల్లవరం: ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి పొందని గుర్తింపుని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సాధించి ప్రజల హృదయాల్లో దేవుడిగా కీర్తించబడుతున్నారని ఎంపీ చింతా అనురాధ అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌లు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ వైఎస్సాఆర్ సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా పాలన సాగించారన్నారు. 108 అంబులెన్స్‌ని ఏర్పాటుచేసి చిరంజీవిగా నిలిచిపోయారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేసి వారికి విద్యాప్రదాతగా నిలిచారని చెప్పారు. ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్సార్ పాలన సువర్ణాక్షరాలతో లిఖించదగినదన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకటరావు, సర్పంచ్‌లు దాకారపు చిరంజీవిరావు, తిక్కిరెడ్డి శ్రీను, తిక్కా ప్రసాద్, ఎంపీటీసీలు రాజేశ్వరీ, గుబ్బల రంగనాథ స్వామి, సొసైటీ చైర్మన్ యల్లమిల్లి బోసు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరమట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక చెరువుగట్టు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్, ముమ్మిడివరం ఏఎంసీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంతపేట సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్ దున్నా జనార్ధనరావు, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాదా గోవిందకుమార్, రాయుడు గంగాధర్, వైస్ ఎంపీపీ ధూళిపూడి నాగేంద్రప్రసాద్, సర్పంచ్‌లు రెడ్డి అరుణ సుహాసినీదేవి, పెయ్యల మంగేష్, వెంటపల్లి నూకరాజు, శాఖ శంకరుడు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఉప్పలగుప్తం బాలయోగి పార్కులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్.కొత్తపల్లి, గోపవరం గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చప్పిడి దుర్గారావు, సర్పంచ్‌లు కడిమి చిన్నవరాజు, కుంచే బుల్లియ్య, యర్రంశెట్టి రామచంద్రరావు, వైస్ ఎంపీపీ సాదే శ్రీనువాసరావు, ఎంపీటీసీ సభ్యుడు కొంకి ఏడుకొండలు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, నిమ్మకాయల హనుమంతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యానాం: మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని శనివారం యానాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బైపాస్ సెంటర్ ముఖద్వారం బొటానికల్ గార్డెన్ వద్ద ఏర్పాటుచేసిన వైఎస్సార్ విగ్రహానికి పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఆర్ఏఓ మునిస్వామి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా సేవలందించిన వైఎస్సార్ అందరి హృదయాల్లో చిరకాలం ఉంటారన్నారు. కార్యక్రమంలో సీఐ షణ్ముగం, విద్యుత్‌శాఖ ఏఈ లంక కృష్ణారావు, కోన కొండబాబు, అప్పారావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక పోలమ్మ చెరువు వద్ద ఉన్న మహానేత కాంస్య విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కర్రివానిరేవు, అన్నంపల్లి, పదో మైలు సెంటర్, సీహెచ్ గున్నేపల్లి, గేదెల్లంక, అయినాపురం, గ్రామాల్లోనూ మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశి బాలమునికుమారి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెయ్యల చిట్టిబాబు, పెన్మత్స చిట్టిరాజు, కోలా బాబ్జి, బొంతు సత్య శ్రీనివాస్, వేటుకూరి బోసురాజు, సరిపెల్ల రామకృష్ణంరాజు, కర్నీడి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా జాతీయ రహదారి పాతయింజరం పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న నిలువెత్తు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు, జిల్లా రెడ్‌క్రాస్ అధ్యక్షుడు ఢిల్లీ నారాయణ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

కార్యక్రమాల్లో సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు విత్తనాల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కాశే రాజుబాబు, సఖిలే పెద్దిరాజు, ధూళిపూడి చక్రం, పీఏసీఎస్ అధ్యక్షుడు సుంకర నాగబాబు పాల్గొన్నారు.

కాట్రేనికోన: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాట్రేనికోన వంతెన సమీపంలో వైఎస్సార్ విగ్రహానికి వైస్ ఎంపీపీ సానబోయిన నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, నల్లా బేబి జానకి తదితరులు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. కందికుప్ప సెంటర్‌లో సర్పంచ్ చల్లగల వెంకట లక్ష్మి, జెడ్పీటీసీ నేల కిషోర్, ఏడిది చక్రపాణిరావు తదితరులు వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

అమలాపురం రూరల్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సర్పంచ్ చెల్లుబోయిన నాని, ఏఎంసీ మాజీ చైర్మన్ బొక్కా ఆదినారాయణ, ఉప సర్పంచ్ రంకిరెడ్డి సాంబస్వామి తదితరులు నడిపూడిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమనస గ్రామంలో కరెళ్ళ రమేష్ బాబు, మండల కోఆప్షన్ సభ్యుడు మొసలి స్వర్ణన్ రాజు, ఫణికుమార్, కొండయ్య తదితరులు వైఎస్సార్‌కు నివాళులర్పించారు.



అమలాపురం హైస్కూలు సెంటరులో డాక్టర్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి విశ్వరూప్



నడిపూడిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



ఎన్.కొత్తపల్లిలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

ఘనంగా జాతీయ కొబ్బరి దినోత్సవం



కొబ్బరితో చేసిన వివిధ రకాల పిండి వంటలను పరిశీలిస్తున్న విద్యార్థులు



బెండమూర్లంకలో కొబ్బరి చెట్టుకు పూజలు చేస్తున్న కొబ్బరి రైతులు

అమలాపురం టౌన్: స్థానిక సూర్యనగర్‌లో హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఏపీ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన జాతీయ కొబ్బరి దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీభగీరథ ఆర్గానిక్ ఫామ్ డైరెక్టర్ కె.జగదీష్ కొబ్బరి తోటల్లో తేనె టీగల పెంపకాన్ని అంతర్భాగం చేసి కొబ్బరి ఉత్పత్తులను పెంచుకునే విధానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాది ముషిణి రామకృష్ణారావు, జానపద కళాకారుడు కడలి సత్యనారాయణ, ఆజాద్ ఫౌండేషన్ ప్రతినిధి కుడుపూడి శాంతిభూషణ్, రైతులు పాల్గొన్నారు.

అమలాపురం రూరల్: కామనగరువు స్థానిక ఆదిత్య స్కూల్‌లో శనివారం జాతీయ కొబ్బరి దినోత్సవం సందర్భంగా కొబ్బరి ఆవశ్యకతను విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొబ్బరితో చేసిన వివిధ రకాల పిండివంటలు, కూరలు, కొబ్బరి పీచు, ఆకులతో తయారు చేసిన వివిధ రకాల గృహోపకరణ వస్తువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామప్రసాద్ మాట్లాడుతూ కొబ్బరికి కోనసీమ వాసుల జీవితాలతో విడదీయరాని అనుబంధముందన్నారు.

కోనసీమవాసుల సిరుల పంటగా కొబ్బరి

అల్లవరం: కోనసీమవాసుల సిరుల పంటగా కొబ్బరి రాణిస్తుందని పలువురు బెండమూర్లంక కొబ్బరి రైతులు వ్యాఖ్యానించారు. మండలంలోని బెండమూర్లంక గ్రామంలో కొబ్బరి దినోత్సవం సందర్భంగా రైతు యాళ్ల వెంకటనందం ఆధ్వర్యంలో శనివారం కొబ్బరి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యం

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్



కామనగరువులో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్

అమలాపురం రూరల్: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. శనివారం కామనగరువు సచివాలయం-1లో రూ.26.80 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని, రూ.26 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ వెల్‌నెస్ సెంటర్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరిరామ్‌గోపాల్, ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలామణి, సర్పంచ్ నక్కా అరుణకుమారి, ఉపసర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, ఎంపీటీసీ మెండు గంగాభవాని, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజులపూడి మురళీకృష్ణ, కార్యదర్శి అడబాల రాజా, చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ



విజయదుర్గాదేవిని దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి తదితరులు

కొత్తపేట: స్థానిక బోడిపాలెం వంతెన వద్ద విజయదుర్గా అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ, జీవ ధ్వజస్తంభ, లక్ష్మీదేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ, బలి పీఠం, సింహవాహన సంపూర్ణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ, విగ్రహాల పునః ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా వివిధ పూజ, హోమాలు నిర్వహించారు. శనివారం ఉదయం 11.39 గంటలకు శతాధిక విగ్రహ ప్రతిష్ఠాపనాచార్య శ్రీమాన్ సుదర్శనం వెంకటజనార్దనాచార్యుల ఆధ్వర్యంలో పండితుల బృందం స్థానిక ప్రముఖులు బొరుసు వెంకటఉదయభాస్కర్, వసుధ దంపతులతో విజయదుర్గాదేవి శిలావిగ్రహ ప్రతిష్ఠ, భూసారపు సుబ్రహ్మణ్యం-రామలక్ష్మి దంపతులతో జీవ ధ్వజస్తంభం లక్ష్మీదేవి శిలావిగ్రహం, బలిపీఠం, సింహవాహన ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిపించారు. స్థానిక అంతర్జాతీయ శిల్పి డి.రాజ్‌కుమార్ వుడయార్ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భారీ ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి విజయదుర్గా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జగ్గిరెడ్డిని శేష వస్త్రాలతో సత్కరించారు. ఆయన వెంట అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ ముసునూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పలు పార్టీల నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం



బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న వాకర్స్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ శర్మ

అమలాపురం టౌన్: స్థానిక దుడ్డివారి అగ్రహారంలోని ఆఫీసర్స్ క్లబ్ ఇండోర్ కోర్టులో మండల స్థాయి జూనియర్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను వాకర్స్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ శర్మ ప్రారంభించారు. అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్, ఆఫీసర్స్ రీక్రియేషన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే ఈ పోటీల్లో దాదాపు 120 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షుడు యర్రమిల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ కార్యదర్శి రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్, కోనసీమ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అల్లాడ శరత్ బాబు, కోచ్ మాధవి, రంకిరెడ్డి రంగమణి, పుత్సా కృష్ణకామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వీవీ మెరకలో నా మట్టి.. నా దేశం

సఖినేటిపల్లి: మండల బీజేపీ అధ్యక్షుడు చెంపాటి శివరామకృష్ణంరాజు ఆధ్వర్యంలో శనివారం వీవీ మెరకలో నా మట్టి.. నా దేశం కార్యక్రమం ఆ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించి, స్థానిక పంచాయతీలో మొక్కలను వారు నాటారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ అడబాల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ, అజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో ప్రతి గ్రామం, ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరించి, మొక్కలు నాటి దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణంలో మట్టిని భాగస్వామం చేస్తారని వారు తెలిపారు. పార్టీ రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ డైరెక్టర్ మాలే శ్రీనివాస నగేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తిరుమల వెంకటేశ్వరరావు, జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు ఇందుకూరి అచ్యుత్ రామరాజు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

కొత్తపేట: జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 9న స్థానిక కోర్టులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు సీనియర్ సివిల్ జడ్జి కె.శైలజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసుల కక్షిదారులు రాజీ చేసుకునేందుకు ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు కళాపీఠం ఏర్పాటు

అంబాజీపేట: సాహిత్య కళారంగంలో నిష్ణాతులైన వారిని గుర్తించి కళాపీఠాన్ని ఏర్పాటు చేసేందుకు అంబాజీపేట బస్‌స్టేషన్ ఎదురుగా ఆదివారం ఉదయం సమావేశం నిర్వహించనున్నట్లు అరిగెల బలరామమూర్తి తెలిపారు. కళారంగంలో ఉన్నవారిని గుర్తించడంతో పాటు సన్మానించి అవార్డులను అందజేయనున్నామన్నారు. అనంతరం కళాపీఠం కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

అకడమిక్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజోలు: మండల స్థాయిలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను శనివారం అకడమిక్ క్యాలెండర్‌ను ఎంఈవో నల్లి మనోహరం ఆవిష్కరించారు. పాఠశాలల్లో నెలలు వారీగా ఏయే నెలల్లో విద్యార్థులకు ఏయే పాఠాలు చెప్పాలో, వర్క్ బుక్స్‌లో ఏ నెలల్లో ఏయే చర్యలు తీసుకోవాలో వివరించామన్నారు.

12 నుంచి మండల స్థాయిలో ఎస్‌జీఎఫ్ పోటీలు

పి.గన్నవరం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్‌లో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 12 నుంచి మూడు రోజుల పాటు మండల స్థాయిలో విద్యార్థులకు తొమ్మిది విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్టు ఎంఈఓలు కోన హెలీనా, చింతా వీరభద్రం తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, త్రోబాల్, టెన్నికాయిట్ తదితర పోటీలు నిర్వహిస్తామన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. సమావేశంలో మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ హెచ్ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

కిక్కిరిసిన వేంకటేశ్వరుని ఆలయం

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువులో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. స్వామికి ఆలయ ప్రధానార్చకుడు చక్రవర్తుల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి కానుకలు, మొక్కులు చెల్లించారు. చిన్నారులకు తులాభారం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి అన్నప్రసాదం స్వీకరించారు. అలాగే అయినవిల్లి విఘ్నేశ్వరుని ఆలయం కూడా భక్తులు పోటెత్తారు.